ప్రజాశక్తి

శుక్రవారం 11 జులై 2025

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

7 దేశాలు... ఒకే విజన్ నినాదంతో

విశాఖలో 14, 15 తేదీల్లో 'బిమ్‌స్టెక్' కాన్‌క్లేవ్!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

7 దేశాల మధ్య సముద్ర వాణిజ్యం (ట్రేడ్) పెంపొందించే లక్ష్యంతో విశాఖ కేంద్రంగా రెండో ఎడిషన్ బిమ్‌స్టెక్ కాన్‌క్లేవ్ ఈనెల 14, 15 తేదీల్లో విశాఖ పోర్టు అథారిటీ ఆతిథ్యంలో నిర్వహించేందుకు పోర్టు ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్‌తో కలిపి (బిమ్‌స్టెక్)గా ఏర్పాటయ్యాయి. ఈ దేశాల సముద్ర జలాల రీజియన్‌లో వర్తక, వాణిజ్యం మరింత పెంపొందించేందుకు గానూ భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడేలాగ రెండో ఎడిషన్ విశాఖలో ప్రారంభం కానుంది. సాగర తీరంలో ఓ ప్రైవేట్ హోటల్‌లో 2 రోజుల పాటు జరుగనున్నాయి. కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మంత్రి సహా ఢిల్లీ నుంచి అధికార ప్రముఖులు హాజరయ్యే అవకాశాలున్నాయి.

ఆయా దేశాల నుంచీ అధికార ప్రతినిధులు హాజరు కానున్నారు. రీజనల్ మారిటైం కనెక్టివిటీ కో-ఆపరేషన్‌కై 7 దేశాలు ఒకే విజన్‌తో కలిసి ముందుకు సాగడమే లక్ష్యంగా ఈ కాన్‌క్లేవ్-2025 సమ్మిట్‌లో ఆయా దేశాల ప్రతినిధులు చర్చించనున్నారు. గతంలో విశాఖ కేంద్రంగా 2019 నవంబర్ 7, 8 తేదీల్లో బిమ్‌స్టెక్ అధికారుల కాన్‌క్లేవ్‌కు విశాఖ పోర్టు ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. తూర్పు తీరంలో తమ దేశాలు ఎలా సహకారం అందించుకోవాలి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే అంశాలపై ఎంఒయూలను పరస్పరం పలు దేశాలు చేసుకున్నాయి. ఆర్థిక పరమైన లక్ష్యాలే కాకుండా క్రూయిజ్ షిప్‌లను నిర్వహించేందుకు మారిటైం టూరిజాన్ని పెంపొందించే కృషిపైనా గతంలో సమీక్షించారు. మన దేశంలోని మేజర్ పోర్టుల ప్రతినిధులు, ఛైర్మన్లు, అధికార ప్రతినిధులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్దలు హాజరయ్యే అవకాశాలున్నాయి.



గ్లోబల్ పాపులేషన్ 22శాతం 'బిమ్‌స్టెక్ ఆవిర్భావానికి మూలం

ప్రపంచం (గ్లోబల్)లోని 22శాతం జనాభా గల బిమ్‌స్టెక్ దేశాలు సరకు రవాణాలోనూ అగ్రగామిగా ఎదిగేందుకు భవిష్యత్తు సహకారం కోసం కాన్‌క్లేవ్‌లలో పలు ఎంఒయులు చేసుకోబోతున్నాయి.

విశాఖపట్నం పోర్టు దేశంలోని మేజర్ పోర్టుల్లో అగ్రగామి స్థానాల్లో వెలుగొందుతోంది. 70 మిలియన్ టన్నుల నుంచి 100 మిలియన్ టన్నుల సరకు రవాణా లక్ష్యంగా (కార్గో హేండ్లింగ్) పోర్టు ఉన్నతాధికారులు, ట్రాఫిక్ ఉన్నతాధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ ఏడాది 90 మిలియన్ టన్నుల సరకు రవాణా దిశగా పోర్టు ముందుకు సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ రీజియన్) ప్రాజెక్టు వేగవంతంగా సాగేందుకు బిమ్‌స్టెక్ సదస్సులు దోహదపడనున్నాయి.

ముగిసిన గిరి ప్రదక్షిణ

పద్మవ్యూహంలా ట్రాఫిక్

నగరంలో స్తంభించిన ట్రాఫిక్

ప్రజాశక్తి- వేపగుంట : శ్రీవరహానృసింహస్వామి గిరిప్రదక్షిణ గురువారం ముగిసింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ గురువారం ఉదయం 11 గంటల వరకు కొనసాగింది. సుమారు ఎనిమిది లక్షల మంది భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నట్లు సింహాచలం దేవస్థానం ఆలయ అధికారులు అంచనా వేశారు. గిరి ప్రదక్షిణను విజయవంతం చేయడంలో భాగస్వాములై, ఎక్కడా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఎప్పటికప్పుడు సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సిపి శంకబ్రత బాగ్చీ, దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ తదితర జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది, సహకరించిన పాత్రికేయులకు అందరికీ ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ధన్యవాదాలు తెలిపారు. గిరిప్రదర్శన అనంతరం భక్తులు తిరుగు ప్రయాణం కావడంతో ఒక్కసారిగా ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. సింహాచలం నుంచి ఎన్ఎడి రహదారిలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపించింది.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- కలెక్టరేట్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని చోట్లా ఫాగింగ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్, పాజిటివ్ పబ్లిక్ పెరసప్షన్, రిలయెన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, వివిధ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

మిగతా 2లో..

18న ఐఎన్ఎస్ నిస్తార్ జలప్రవేశం

వార్త మెయిన్‌లో..

సముద్రంలో మునిగిన బోటు సురక్షితంగా బయటపడ్డ మత్స్యకారులు

వార్త మెయిన్‌లో..

నౌకా నిర్మాణంలో హెచ్ఎస్ఎల్ దూకుడు

వార్త 2లో..

పేరెంట్, టీచర్స్ సమావేశంలో మాట్లాడుతున్న విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్

ఘనంగా పేరెంట్, టీచర్స్ సమావేశాలు

వార్తలు 7లో..

స్మార్ట్ మీటర్లు వద్దు

ఇంటింటికీ స్టిక్కర్లు అంటించిన సిపిఎం కార్యకర్తలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విద్యుత్ వినియోగదారులపై విపరీతమైన భారాలు మోపే స్మార్ట్ మీటర్లను ఏర్పాటుచేయవద్దని ప్రచారం చేస్తూ ఇంటింటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని సిపిఎం కార్యకర్తలు ప్రారంభించారు. జివిఎంసి 38వ వార్డు పరిధి బుక్కా వీధిలో గురువారం ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు. స్మార్ట్ మీటర్లు వద్దు, కరెంటు చార్జీలు తగ్గించాలి అంటూ రూపొందించిన స్టిక్కర్లు అంటించే కార్యక్రమంలో, సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కర్రి చంద్రశేఖర్, గనగళ్ల అప్పన్న తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ మీటర్లు వస్తే, విద్యుత్ భారాలు మరింత పెరుగుతాయని, ఒక్కొక్క స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు రూ.9 వేలు ఖర్చు అవుతుందని, ఈ సొమ్మును ప్రతి నెల వినియోగదారుల నుంచి వసూలు చేస్తారని చెప్పారు. ఈ చర్యను ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు. అదాని వంటి వారికి ప్రయోజనం కలిగించడం కోసమే స్మార్ట్ మీటర్లు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఐద్వా ర్యాలీ

స్టిక్కర్లను ప్రదర్శిస్తున్న ఐద్వా ప్రతినిధులు

ఇళ్ల వద్ద అంటించిన స్టిక్కర్లు

ఇంటింటికీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ 28వ వార్డు పరిధి పందిమెట్ట ప్రాంతంలో ఐద్వా ఆధ్వర్యాన మహిళలు గురువారం ర్యాలీ నిర్వహించారు. కె.మణి ఆధ్వర్యాన సిపిఎం నాయకులు బిఎ.నాయుడు 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జోన్ నాయకులు ఆర్.వరలక్ష్మి మాట్లాడుతూ, తమ ప్రాంతానికి చెందిన బిఎ నాయుడు రాత్రి, పగలు అనే తేడా లేకుండా సమస్య ఎక్కడుంటే అక్కడ హాజరయ్యేవారని తెలిపారు. ఆయన లేని లోటు ఎన్నటికీ తీరనది అన్నారు.

అనంతరం విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.మణి మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్లు రానివ్వకపోవడమే బిఎ.నాయుడుకు మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు బి.సత్యవతి మాట్లాడుతూ నాయుడు ఆశయాల సాధనలో ముందున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పద్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లాకు సంబంధించిన అంశాలను వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ వివిధ అంశాలపై చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అన్ని వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుధ్య చర్యలు పక్కాగా చేపట్టాలని సూచించారు. దోమల నివారణలో భాగంగా వీధులు, ప్రధాన ప్రాంతాలు, వసతి గృహాలు, అపార్ట్‌మెంట్ల వద్ద క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని చెప్పారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు చేపట్టాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య సిబ్బంది వసతి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఒ కె.శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జిఎం ఆదిశేషు, డిఎంహెచ్ఒ పి.జగదీశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె.రామారావు, సిఎంఒ నరేష్‌కుమార్, విభిన్న ప్రతిభావంతు శాఖ ఏడీ కవిత, జిల్లా మలేరియా నివారణ అధికారి తులసి, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ అంటే చంద్రబాబుకు ఎందుకంత భయం : వాసుపల్లి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి అంటే చంద్రబాబుకు ఎందుకంత భయమని వైసిపి దక్షిణ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశ్నించారు. ఆశీలుమెట్ట కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మామిడి రైతులకు మద్దతు ఎందుకు ఇవ్వరని జగన్మోహన్‌రెడ్డి అడగడం నేరమా? అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లేక, రోడ్డున పడేసిన మామిడి మీకు కనిపించలేదా, మొన్న మిర్చి, నిన్న పొగాకు, ఇప్పుడు మామిడి రైతు వంతు వచ్చిందన్నారు. చిత్తూరు జిల్లాలో రోడ్డున పడ్డ మామిడి రైతులకు మద్దతు తెలిపేందుకు వచ్చిన జగన్మోహన్‌రెడ్డిపై కూటమి నాయకులు కుతంత్ర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మామిడి పండ్లుపై రెండు రూపాయల ధర పట్టిక పెట్టి, కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు ఎండగట్టారు. అక్కడి తోతాపురి మామిడికాయలకు గిట్టుబాటు ధర రెండు రూపాయలు ఇస్తే రైతులు ఎలా బతకాలని ప్రశ్నించారు. రైతులకు జగన్మోహన్‌రెడ్డి మద్దతు ఇస్తే ఓర్వలేక అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు అన్నారు. నారా లోకేష్ కేవలం రెడ్ బుక్ రాజ్యాంగానికి, పవన్ కల్యాణ్ కూటమికి పోస్టర్ మాదిరి మిగిలిపోయారని విమర్శించారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఛైర్మన్ జాన్ వెస్లీ, జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, ఎర్రనమ్మ తల్లి గుడి ఛైర్మన్ లండన్ రమణ, విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్ పాల్గొన్నారు.

నౌకా నిర్మాణంలో హెచ్‌ఎస్ఎల్ దూకుడు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ గడిచిన 24 గంటల్లో రెండు రెండు ప్రధాన ఘట్టాలను పూర్తి చేసింది. ఈ నెల 8వ తేదీన అధునాతన డిపి-2 డైవింగ్ సపోర్ట్ వెసెల్ నిస్తార్‌ను భారత నావికాదళానికి అప్పగించగా, 9వ తేదీన కట్టుపల్లిలోని ఎల్ అండ్ టి షిప్ యార్డ్ ఫ్లీట్ సపోర్ట్ షిప్ - 3 కీల్‌ను వైస్ అడ్మిరల్ రాజారాం స్వామినాథన్ సమక్షంలో హెచ్‌ఎస్‌ఎల్ ఛైర్మన్ అండ్ ఎమ్‌డి హేమంత్ ఖత్రి, భారత నావికాదళం, హిందుస్తాన్ షిప్‌యార్డ్ ఎల్ అండ్ టి సీనియర్ అధికారులతో కలిసి వేశారు. హిందుస్తాన్ షిప్‌యార్డ్‌కు ఇవ్వబడిన టిఎఫ్‌ఎస్‌ఎస్ సిరీస్‌లోని ఐదు నౌకల ఒప్పందంలో ఫ్లీట్ సపోర్ట్ షిప్ - 3 మూడవది, దీన్ని ఎల్ అండ్ టి సహకారంతో నిర్మించారు. ఇది భారతదేశం బలమైన ప్రభుత్వ-ప్రైవేట్ రక్షణ భాగస్వామ్యాన్ని హైలైట్ చేస్తుందని, ముఖ్యంగా ఐదు ఎఫ్‌ఎస్‌ఎస్‌లు ఏకకాలంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒప్పందం ప్రకారం రెండేళ్లలోపు ఈ నౌకల నిర్మాణాన్ని హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ పూర్తి చేసిందని, చిన్న సహాయక నౌకల నిర్మాణం నుంచి ఐఎన్ఎస్ ధృవ్, నిస్తార్ వంటి ఓడలను హెచ్‌ఎస్‌ఎల్ నిర్మించిందని, మేకిన్ ఇండియాలో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో హెచ్‌ఎస్ఎల్ ఈ నిర్మాణాలను చేపట్టినట్లు అధికారులు వివరించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నోటు పుస్తకాలను అందిస్తున్న విల్లూరి డాక్టర్ చక్రవర్తి తదితరులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి 33వ వార్డు పరిధి విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన గురువారం బంగారుమెట్ట, అల్లిపురం న్యూ మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సుమారు 100 మందికి నోట్ బుక్స్, పెన్నులు, ఇతర విద్య పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర మెడికల్ కాలేజీ రిటైర్డ్ జూనియర్ అసిస్టెంట్ కొండ శంకరరావు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు, చదువుకున్న విద్యా సంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. సేవా కార్యక్రమాలు చేపడుతున్న విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. విశాఖ పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు, ట్రస్ట్ చైర్మన్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి, మాట్లాడుతూ, నేటి బాలురే రేపటి పౌరులని, తాను ప్రేమ సమాజం స్కూల్లో చదువుకొని న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగానన్నారు. ఈ కార్యక్రమంలో అల్లిపురం న్యూ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎ.కనకరాజు, ఉపాధ్యాయులు వి.వినోద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యమైన కూరగాయలు సరఫరా చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రైతు బజార్లలో ఉల్లి, టమోటా, బంగాళాదుంపలు, మిర్చి, అల్లం వంటి కూరగాయలను కొరత లేకుండా, నాణ్యమైనవి వినియోగదారులకు సరఫరా జరిగేలా హోల్ సేల్ మార్కెట్ వ్యాపారులు సహకరించాలని మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసకిరణ్ ఆదేశించారు. జ్ఞానాపురంలోని న్యూ హోల్‌సేల్ మార్కెట్‌ను గురువారం ఆయన సందర్శించి, అక్కడ అమ్మకానికి ఉంచిన పలు కూరగాయలను పరిశీలించారు.

నేటి నుంచి 8 గంటల ముందుగానే రైల్వే చార్టింగ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో ఈ నెల 11వ తేదీ నుంచి 8 గంటల ముందుగానే రైల్వే ప్యాసింజర్ చార్టింగులు రూపొందించనున్నామని ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ సీనియర్ డిసిఎం కె. సందీప్ తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల కన్నా ముందు బయలుదేరే రైళ్లకు మునుపటి రోజు రాత్రి 9 గంటల లోపు చార్ట్ తయారవుతుందని తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో క్యాప్సూల్ హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే క్రమంలో విశాఖపట్నం రైల్వే స్టేషన్లో క్యాప్సూల్ హోటల్‌ను బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాల్తేరు డిఆర్ఎం లలిత్ బోహ్రా మాట్లాడుతూ, ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో మొదటిసారిగా ప్రయాణికుల సౌకర్యార్థం క్యాప్సూల్ హోటల్ (స్లీపింగ్ పోడ్స్) ను విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నెంబర్ - 1లోని 3వ గేటు వద్ద ఏర్పాటుచేసినట్లు తెలిపారు. రూ.80 లక్షలతో పిపిపి విధానంలో శ్రీ మహాలక్ష్మి ఏజెన్సీకి 5 ఏళ్ల లీజుకు ఇచ్చినట్లు వివరించారు. ఏడాదికి రూ.1.5 కోట్ల ఆదాయం రైల్వేకు లభిస్తుందని తెలిపారు. ఈ హోటల్‌లో 88 బెడ్స్ అందుబాటులో ఉంటాయని, అందులో 73 సింగిల్ బెడ్స్, 15 డబుల్ బెడ్స్‌తో పాటు మహిళల కోసం ప్రత్యేకంగా 18 బెడ్ లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కనిష్టంగా మూడు గంటల నుండి గరిష్టంగా 24 గంటల వరకు బస చేసే అవకాశం ఉందని తెలిపారు. సింగల్ బెడ్స్‌కు రూ.200 నుంచి రూ.400, డబుల్ బెడ్స్‌కు రూ.300 నుంచి రూ.600 అద్దె చెల్లించాలని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో వాల్తేరు డివిజన్ సీనియర్ డిసిఎం కె.సందీప్, హోటల్ నిర్వాహకులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు బోటు ఇంజన్ల సరఫరా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జాతీయ ఫిష్ ఫార్మర్స్ డేను పురస్కరించుకొని పెద్ద జాలారిపేట గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యాన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద మత్స్యకారులకు 55 బోటు ఇంజన్లను తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ద్వారా అందజేశారు. వీటి విలువ రూ.45.81 కాగా ప్రభుత్వ సబ్సిడీ రూ.18.32 లక్షలు ఇస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారులకు సబ్సిడీపై వ స ు వ ు ల ు అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు మత్స్యకార భరోసా కింద రూ.20 వేలు ఇచ్చామని తెలిపారు.

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు గాజువాక : విశాఖపట్నం.

I.A.No.1065/2024 in
A.S.No. /2024

Between :
పోతుకూచి వెంకటేశ్వరరావు ...పిటిషనరు/అప్పిలెంటు
And
శ్రీమతి గద్దె రాధారాణి ...రెస్పాండెంటు/రెస్పాండెంటు

To
శ్రీమతి గద్దె రాధారాణి W/o బ్రమ్మయ్య, నివాసం H.No.9-15-16 (16), రాయల్ CBM కాంపౌండ్, విశాఖపట్నం.

పై నెంబరు పిటిషను మీ హాజరు నిమిత్తం15-07-2025వ తేదీకి వాయిదా అయి ఉన్నది. మీరు స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని 15-07-2025వ తేదీ ఉదయం 10:30 ని॥లకు పై కోర్టులో హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులమేరకు)
ఎ.మాధవరావు,
పిటిషనరు తరపు న్యాయవాది
విశాఖపట్నం
10-07-2025

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS 342/2024

బిట్వీన్
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సబ్బవరం బ్రాంచ్ ...వాది.
అండ్
రామిరెడ్డి నాయక్ మూడె ...ప్రతివాది.

దావ సమన్
టు,
ప్రతివాది :- మూడె రామిరెడ్డి నాయక్. s/o బీమా నాయక్. హిందూ వయసు 52 సంవత్సరములు. (Employee in RINL, VSP-Employee No-118064) డోర్ నెంబర్ 28-44-1. విశ్వబ్రామిన్. E-సేవ దగ్గర. వడ్లపూడి. విశాఖపట్నం.

దావాసమను
పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారు పంపించిన సమను మీరు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తే.22-7-2025ది కి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 నిమిషములకు. మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షముందు పై నెంబరు దావా తీర్మానించబడును.

CH.S.S. రామచంద్రరావు.
అడ్వకేట్, అనకాపల్లి.

IN THE HONOURABLE COURT OF THE XTH ADDITIONAL DISTRICT JUDGE CUM (MACT) AT ANAKAPALLE

M.V.O.P.608/2024

Between:
Mummana Suribabu ...Petitioner
And
Penke Siva Prasad and others ...Respondents

NOTICE

To
Respondent-2
Kona Srinivasa Rao
S/o Atchanna aged not known to the Petitioner but Major R/o D.No.2-12A, Pallavanipalem, Galibheemavaram Panchayati, Sabbavaram Mandal, Anakapalli District.
(The Owner of Lorry Bearing No. AP 31TU2989 as per Insurance Policy)

Please Take notice that the above case posted to for your appearance on Dt. 22-07-2025 at about 10:30 am before the Honourable court in person or through your advocate failing which the matter will be decided exparte.

BETINA SRINIVAS
Advocate, Sabbavaram

ప్రకటన
శ్రీ యలమంచిలి ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O. S. 257/2024

వాది : శ్రీమతి దారబోయిన గంగమ్మ
ప్రతివాది : శ్రీ సబ్బి అప్పలరాజు
ప్రతివాది : సబ్బి అప్పలరాజు S/o నాగరాజు లక్ష్మీపతిరాజుపేట, గుడివాడ గ్రామ శివారు, S. రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా

పై నెంబరు దావాలో దావా పరిహారం నిమిత్తం మీపై దావా దాఖలు చేయగా కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు అనేకపర్యాయములు సమను/నోటీసులు పంపినను మీరు బుద్ధిపూర్వకముగా సదరు సమను/ నోటీసు లు తీసుకోకుండా తప్పించుకు తిరుగుచున్నారని, అందువలన పేపరు ప్రకటన ద్వారా మీకు సమను/నోటీసులు అమలు చేయమని వాది కోరినందున కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు ఉత్తర్వుల ప్రకారము వాది వేయించిన పేపరు ప్రకటన చూసుకొని మీరు తే.31-07-2025వ ఉదయం గం.10-30లకు పై కోర్టువారి ముందు స్వతహాగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేయగలరు లేని ఎడల పై నెంబరు వ్యాజ్యమును మీ పరోక్షముందు తీర్మానించడమగునని మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
తల్ల సత్యనారాయణ, న్యాయవాది,
సెల్ : 9441341423, ప్లాట్ నెంబర్.105 మామిడి ఎంక్లేవ్, గాంధీనగర్, యలమంచిలి.

ప్రకటన
శ్రీ యలమంచిలి ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.799/2024 O. S. 257/2024

పిటీషనరు/వాది : శ్రీమతి దారబోయిన గంగమ్మ
రెస్పాండెంటు/ప్రతివాది : శ్రీ సబ్బి అప్పలరాజు
రెస్పాండెంటు/ ప్రతివాది : సబ్బి అప్పలరాజు S/o నాగరాజు లక్ష్మీపతిరాజుపేట, గుడివాడ గ్రామశివారు, S.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా

ఈ నోటీసు అందిన 48 గంటల లోగా దావా బాకీకి సరియగు హామీని మీరు ఇవ్వని పక్షములో మీ తాలూకు పెద్దూల్ ఆస్తి ని ముందస్తు జప్తు ఎందుకు చేయకూడదో మీ అభ్యంతరము తెలుపుటకు గాను పిటీషనరు మీపై పై నెంబరు పిటీషను దాఖలు చేయగా కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు అనేకపర్యాయములు నోటీసులు పంపినను మీరు బుద్ధిపూర్వకముగా సదరు నోటీసులను తీసుకోకుండా తప్పించుకు తిరుగుచున్నారని, అందువలన పేపరు ప్రకటన ద్వారా పై నెంబరు పిటీషనులో మీ అభ్యంతరము తెలుపుటకు కారణము వివరించుకునే నిమిత్తం మీ పై నోటీసులు అమలు చేయమని కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు ఉత్తర్వుల ప్రకారము పిటీషనరు వేయించిన పేపరు ప్రకటన చూసుకొని మీరు తే. 31-07-2025 న ఉదయం గం. 10-30 లకు పై కోర్టువారి ముందు స్వతహాగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సదరు పిటీషనులో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేయగలరు లేని ఎడల పై నెంబరు పిటీషను మీ పరోక్షముందు తీర్మానించడ మగునని మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
తల్ల సత్యనారాయణ, న్యాయవాది,
సెల్ : 9441341423, ప్లాట్ నెంబర్.105 మామిడి ఎంక్లేవ్, గాంధీనగర్, యలమంచిలి.

బాబ్జి కుటుంబానికి అండ

ప్రజాశక్తి -నక్కపల్లి:యస్.రాయవరం మండలం దార్లపూడికి చెందిన బాబ్జి,లక్ష్మీ కుటుంబానికి పి 4 – మార్గదర్శి – బంగారు కుటుంబం' కింద అన్ని విధాలా సహాయం అందిస్తామని హోం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. 2012లో రోడ్డు ప్రమాదంతో బాజ్జి వికలాంగుడు కావడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. బాబ్జి కుటుంబ పోషణ కోసం 2 జెర్సీ ఆవులను హోం మంత్రి అనిత గురువారం అందజేశారు.

హోం మంత్రి అనితకు ధన్యవాదాలు

ప్రజాశక్తి -పాయకరావుపేట:మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవవరపు రాజుబాబును హెూం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట పిఎసిఎస్ నూతన ఛైర్మన్ గా నియమించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాజుబాబు తనను పిఎసిఎస్ ఛైర్మన్ గా నియమించిందదుకు గానూ గురువారం హెూం మంత్రి వంగలపూడి అనితను ఆమె క్యాంపు కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.

టిడిపి మండల అధ్యక్షునిగా సూర్యనాగచంద్ర

ప్రజాశక్తి -రోలుగుంట:టీడీపీ రోలుగుంట మండల అధ్యక్షునిగా పంచాడ నాగసూర్యచంద్రను ఎన్నుకున్నారు. రోలుగుంట పాల సొసైటీలో జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఎన్నికల పరిశీలకులు కుప్పాల రమేష్(మాడుగుల) ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పంచాడ సూర్యనాగచంద్రను శాలువతో సత్కరించారు. ఎంపిటిసి సుర్ల రామకృష్ణ, మాజీ మండలాధ్యక్షులు గుమూరు చంద్రమౌళి, సర్పంచ్లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఘనంగా సత్తమ్మ తల్లి పండుగ

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో గురువారం సత్తమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. చింతలపాటి కుటుంబీకులు ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆషాడ మాసంలో అమ్మవారి పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారి పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ,మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆలయ ప్రధాన నిర్వాహకులు నడింపల్లి సూర్యనారాయణ రాజు(రాజబాబు) నేతత్వంలో ఆలయ కమిటీ యువ సేవా బృందం సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. మహిళల కోలాట ప్రదర్శన,వినోద కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

ప్రజాశక్తి - ఆరిలోవ : చినగదిలి శ్రీనార్త్ షిరిడి సాయిబాబా మందిరంలో .ఆలయ ఛైర్మన్ వానపల్లి అప్పారావు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎం నగేష్శర్మ, బి ప్రభాస్ ఆధ్వర్యంలో సాయి హోమం నిర్వహించారు. మహా అన్నసమారాధన జరిగింది.

ములగాడలో అన్నసమారాధనలో పాల్గొన్న సిఐ, నేతలు

12వ వార్డు, ఆరిలోవ కాలనీ శ్రీలీలా సుందరయ్యనగర్లో సాయిబాబా ఆలయంలో కాలనీ సంఘం అధ్యక్షులు ఏదువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. అన్నదానం నిర్వహించారు.

ములగాడ : జివిఎంసి 62వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీలో శివసాయి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా అన్నసమారాధనను మల్కాపురం సీఐ గోలగాని అప్పారావు, వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ప్రారంభించారు

పద్మనాభం: పద్మనాభం అనంతపద్మనాభస్వామి కుంతీ మాధవస్వామి ఆలయాలకు గురు పౌర్ణమి వ్యాస పౌర్ణమి పరిష్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, రూపాకుల రవికుమార్ సంయుక్త నిర్వహణలో కురపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో హెచ్ఎం శశికళ, టీచర్లిద్దరిని సత్కరించారు. టి నాగమణి పాల్గొన్నారు. అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.మజ్జివలస ఆనందాశ్రమంలో చిరంజీవి వర్మ స్వామీజీని రవికుమార్ సత్కరించారు .స్థానికులు పాలూరి కష్ణారావు, మచ్చ సోమేశ్, రెడ్డిపల్లి శ్రీనివాసరావు పల్లా జయ భరత్ కుమార్ పాల్గొన్నారు.

ఉక్కునగరం : 85 వ వార్డు అగనంపూడి సాయిబాబా గుడి కమిటీ,గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు గురుపూర్ణిమ పూజల్లోకార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి దంపతులు పాల్గొన్నారు..

తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు కొండపేట స్వామి యోగానంద ప్రార్థనా మందిరంలో పత్రి ఎల్లయ్యమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రెండు వేల మందికి అన్నదానాన్ని కెజిహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డా పి శివానంద ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానికులు కాళ్ళ శ్రీనివాస్, పిట్ట వెంకటరావు పాల్గొన్నారు

వడ్డాది : మండలంలోని కోమల్లపూడి సాయిబాబా మందిరం వద్ద గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యాన అన్న సమారాధన నిర్వహించారు.

కె.కోటపాడు : గురు పౌర్ణమి సందర్భంగా కె.కోటపాడు సాయిబాబా ఆలయంలో లక్ష యాలకులతో ప్రత్యేక అర్చన చేపట్టారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ వేగి రామారావు, యాళ్ళ సాయి పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని కొత్తపెంటలో చాతుర్మాస్య మహావ్రతాన్ని ఘనంగా ప్రారంభించారు. మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకుని, పూజలు చేశారు. సర్పంచ్ రొంగల వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు. రైవాడ జలాశయ సమీపంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

అనకాపల్లి : గాంధీనగరం శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురు పౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పొన్న చలమాజి, పలక వరప్రసాద్, విల్లూరు నాయుడు పాల్గొన్నారు.

మునగపాక : మండలంలోని తోటాడ ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జివిఎంసి మేయర్ పీలా శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు పూజలు చేశారు.

చోడవరం : ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో పతాంజలి యోగా కేంద్రం గురువు పుల్లేటి సతీష్, యోగా కేంద్రం అభ్యర్థి ఒమ్మి బాబ్జి దంపతులను సన్మానించారు.

నర్సీపట్నం టౌన్: గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నర్సీపట్నం శ్రీ షిరిడిసాయి ఆలయాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల చింతల పాత్రుడు (చింటూ), వైస్ ప్రెసిడెంట్ బొంతు రమేష్, సెక్రటరీ వేగిసాని రాజు, కోశాధికారి ఈశ్వరరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆటో బోల్తా పడి
బిటెక్ విద్యార్థి దుర్మరణం



ఉమా పవన్ (ఫైల్ఫొటో)

ప్రజాశక్తి - ఆనందపురం : మండలంలోని శొంఠ్యాం సర్వీసు రోడ్డులో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అనకాపల్లి జిల్లా వి.మాడుగుల గ్రామానికి చెందిన నందారపు రాము కుమారుడు నందారపు ఉమా పవన్ (19) తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కాలేజీలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం ఉమాపవన్ తన ముగ్గురు స్నేహితులతో కలిసి సింహాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లాడు. అనంతరం గురువారం ఆటోలో తిరిగి వస్తుండగా, సత్తారు జంక్షన్ నుంచి శొంఠ్యాం వెళుతుండగా, ఎదురుగా వస్తున్న ఆవును తప్పించబోయి ఆటో డ్రైవర్ కనకరాజు సడన్ బ్రేక్ వేయడంతో ఆటో రోడ్డుపైకి బోల్తా పడింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు యువకుల్లో ఉమా పవన్పై ఆటో బరువుగా పడటంతో సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. గాయపడిన మిగతా ముగ్గురిని పోలీసులు అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టానికిభీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆనందపురం సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ సంతోష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- ములగాడ : లోడుతో ఉన్న ట్రైలర్ బోల్తా పడిన ఘటన డాక్ యార్డ్ గోడౌన్స్ మారుతి సర్కిల్ వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలివి. నగరం నుంచి పారిశ్రామిక ప్రాంతానికి ఓ కంపెనీకి రిక్రూట్మెంట్ ట్రైలర్ సహాయంతో వస్తుండగా మార్గమధ్యలో మారుతి సర్కిల్ వద్ద బోల్తా పడింది, ఈ సమయంలో వాహనదారులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి వివరాలను సేకరించారు. కేసును మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు దర్యాప్తు చేస్తున్నారు,

రైతు సేవా కేంద్రాల్లో
'అన్నదాత సుఖీభవ' జాబితా

ప్రజాశక్తి- భీమునిపట్నం :గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాల్లో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం లబ్ధిదారుల జాబితాలను ప్రదర్శించినట్లు మండల వ్యవసాయాధికారి బి శివకోమలి గురువారం ప్రకటనలో తెలిపారు. అర్హులై ఉండి జాబితాలో పేర్లు లేకుంటే, సమీప రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకుల్ని కలిసి భూమికి సంబంధించి పత్రాలను, ఆధార్ కార్డును ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి అన్ని అర్హతలుంటే ఈ నెల 13లోగా అన్నదాత సుఖీ భవ గ్రీవెన్స్ పోర్టల్లో పేర్లు నమోదు చేస్తారన్నారు.

మహారాజశ్రీ నర్సీపట్నం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 11/2021 O.S.249/2014

వాది : గవిరెడ్డి రాజు
ప్రతివాదులు: అనిమిరెడ్డి రమాదేవి

వేలం ప్రకటన

పై నెంబరు అమలు బాకీ వగైరాలను రాబట్టి నిమిత్తం J.Dr. తాలూక ఈ దిగువ షెడ్యులు స్థిరాస్తిని వేలం కోరి D.Hr. అమలు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు వేలం నిమిత్తం తే.25.07.2025న వాయిదా వేయించి ఉన్నారు. కావున ఆసక్తి వున్నవారు సదరు వేలంలో పాల్గొని పాడుకొన దలచిన వారు తే.25.07.2025 న ఉదయం 10 గంటల 30 నిముషములకు పై కోర్టులో హాజరయి వేలం పాడుకొనవలెను.

వేలం తేది : తే.25.07.2025

షెడ్యూలు:

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ నర్సీపట్నం మునిసిపాలిటి, బలిఘట్టం గ్రామం తాలూక ఖాళీ స్థలం సర్వే నెం. 37, Dr.No. 1-1-184, ward నెంబరు 1, బ్లాక్ నెంబరు 1, లో డాల్ఫిన్ డైరీ ఏరియాలో గల 111 చదరపు గజాల స్థలం తాలూకు

హద్దులు:
తూర్పు : అనిమిరెడ్డి వెంకట సత్యనారాయణ స్థలం.
దక్షిణం : కాళ్ళ అప్పలనరసమ్మ స్థలం
పడమర : పచ్చిగోళ్ళ వెంకట నారాయణమ్మ స్థలం
ఉత్తరం : భీమిరెడ్డి సత్యవతి తాలూక స్థలం
D.Hr. విలువ : రూ.12,00,000-00
మార్కెట్ విలువ : రూ.7,77,000-00
అమిన్ విలువ : రూ.50,000-00 by 2014

మెట్ట ప్రభాకర్
న్యాయవాది, నర్సీపట్నం.
ఫోన్ : 8179154586
7989015974.
నర్సీపట్నం
10.07.2025

కోర్టు నోటీసు
IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM.
GUARDIAN O.P 1 OF 2024

Between:
Andaluri Lakshmi being mentally retarded Represented by her sister- Girijala Ramamani
....Petitioner
And
Andaluri Ratnakumari and others
.....Respondents

To.
R-2: Panduri Tarangini, W/o P.V.Satyanarayana. Aged 36 Years, House wife, Flat. No. 103, Ketha tower, Near Annapurna bar and restaurant, Yashoda junction, MVP sector - 12, Visakhapatnam.

కోర్టులో పిటిషనర అండులూరి లక్ష్మి తరుపున తన సోదరి ఐన గిరిజాల రమామణి ని గార్డియన్ గా నియమించమని కొరుచూ పైన నెంబరు పిటీషన్ పై కోర్ట్ వారి యెదుటన పై రెస్పొండెంట్లు పై దాఖలు చేయగా మీలో 2 వ రెస్పొండెంటు ఐన మీయొక్క నోటీసు నిమిత్తం తే **18-07-2025 దీ పై కోర్టు వారు వాయిదా వేసినారు కావున పై తేది నాడు ఉదయం 10-30 గం॥ కు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయం గాని వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను లేని యెడల మీ పరోక్షం గా పై నెంబరు కేసు తీర్మానించడమగునని ఇందుములముగ తెలియపరచడమైనది.

// శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ మేరకు. //

యన్.వి. శేషగిరి రావు
అడ్వకేట్,
శ్రీకాకుళం, సెల్ నెంబర్ 9440069414.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE
AT : VISAKHAPATNAM
I.A.2827/2024 in A.S. /2025

Between:
Koilada Vara Prasad
...Appellant/Petitioner
And
1) Yedla Rani
2) M. Kesava Chandra
3) M. Rama Chandra
4) M. Dhana Lakshmi (Died)
...Respondents/Respondents

NOTICE

To,
R-1: Y. RANI, W/o. Srinivas, Hindu, Aged 42 years, R/at D.No.53-31-1/6/1, K.R.M. Colony, Backside of Burial Ground, Seethammadhara, Visakhapatnam.

Please take notice that the above I.A.2827/2024 in A.S. /2025 on the file of above Hon'ble Court is posted to **25-07-2025** for your appearance before the above Hon'ble Principal District Judge Court, Visakhapatnam at **10:30 A.M.**either in person or through an Advocate. In case if you fail to appear before the Hon'ble Principal District Judge Court, Visakhapatnam on **25-07-2025** as stated above, the matter may be heard exparte.

(By Order of the Hon'ble Court)
Tenneti Surya Bagavanulu
Tenneti Padmavathi &
B. Chaya Kumari,
Advocates,
14-36-12, Krishna Nagar, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)
AT : VISAKHAPATNAM
O.S.334/2024

Between:
Sri Darapu Arjun ...Plaintiff
And
Kalla Kanakamahalakshmi
...Defendant

SUMMONS

To, **The Defendant:**
Kalla Kanakamahalakshmi, W/o. Pentayya, Hindu, Aged about 58 years, R/at D.No.8-72, SC BC Colony, Chinamushidiwada, Pendurthi Mandal, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **22-07-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-07-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. NARENDRA & SK. SAFI,
Advocates,Visakhapatnam,
Cell:8499088871

ప్రకటన
మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O. S. 273/2014 E.P. 5/2019

DHR : పడాల గణేష్
JDR : గొర్లె బాపునాయుడు (Died) వగైరాలు
To
5వ JDR : గొర్లె క్రిష్ణవేణి W/o లేటు రాజు
6వ JDR : గొర్లె మణి S/o లేటు రాజు
7వ JDR : గొర్లె మురళి S/o లేటు రాజు
జ్న 5 నుండి 6వ JDRS రామారాయుడు పాలెం గ్రామం, యలమంచిలి మున్సిపాల్టీ, అనకాపల్లి జిల్లా.

పైన చెప్పబడిన వ్యాజ్యములో డిక్రీని పొందినవారు అయిన వాదిచే జప్తు కాబడిన స్థిర ఆస్థి యెక్క JDRS ఆస్థిని విక్రయమునకు గాను మనవి చేసుకున్నాడు గనుక విక్రయ ప్రకటన యెక్క షరతులను నిర్ణయించుటకు గాను 2025 సం॥ జూలై నెల 18వ తేదిని నిర్ణయించడం అగునని మీకు తెలుపడమైనది. కావున మీరు పై తేదిని పై కోర్టులో ఉ॥ 10:30 ని॥లకు వకీలు ద్వారా గాని స్వయంగా గాని హాజరై విక్రయ ప్రకటన షరతులు తెలుసుకోవలసినది. లేనిచో మీ పరోక్షంనందు తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

యల్లపు దాసుబాబు, అడ్వకేటు,
తులసీనగర్, యలమంచిలి,
అనకాపల్లి జిల్లా-531055
సెల్ : 9951781433
యలమంచిలి
తే.10-07-2025

విజయరామరాజుకు ఘననివాళి

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అప్పలనరసింహరాజు, నేతలు

ప్రజాశక్తి -పద్మనాభం : బ్రిటీషర్లు, ఈస్టిండియా కంపెనీ ఆగడాలను ఎదురించి, వారితో జరిగిన పద్మనాభ యుద్ధంలో వీరమరణం పొందిన రెండవ చిన విజయరామరాజుకు పలువురు నేతలు, అధికారులు ఘననివాళు లర్పించారు. గురువారం పద్మనాభంలోని విజయరామరాజు సమాధి వద్ద మాజీ మంత్రి ఆర్‌ఎస్‌డిపి అప్పల నరసింహరాజు నివాళులర్పించారు.

అనంతరం సంస్మరణ సభలో మాట్లాడుతూ, కప్పం కట్టాలన్న బ్రిటీషర్లను ప్రతిఘటించడంతో అనివార్యమైన భారత దేశంలోనే మొట్టమొదటి యుద్ధంలో నాటి విజయనగరం సంస్థానాధీశుడు చినవిజయరామరాజుకు 31 సంస్థానాల మహారాజులు, మద్దతుగా నిలిచి పోరాడారన్నారు. అయినప్పటికీ 1794 జూలై 10న విజయరామరాజు వీరమరణం పొందారని ఇదే యుద్ధంలో 309 మంది సైన్యం, 13 మంది బ్రిటిష్ సిపాయిలు మరణించారన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు సత్యనారాయణ రాజు, విజయబాబు, కె.దామోదరరావు, ఎం నందేశ్వరరావు, జి మహేశ్వరరావు, మూర్తి స్థానిక ఎంపిటిసి లక్ష్మీ నాయుడు పాల్గొన్నారు

కేసుల రాజీతో బహుళ ప్రయోజనాలు

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : పౌర శిక్షాస్మృతిలోని కేసులను రాజీమార్గంలో పరిష్కారంతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అన్నారు. గురువారం విశాఖ జిల్లా కోర్టులోని తన కార్యాలయంలో న్యాయ వాదుల సమావేశంలో మాట్లాడుతూ, పౌరశిక్షా స్మృతిలోని సెక్షన్ 89 ప్రకారం ఇరువర్గాల కక్షిదారులు సానుకూల వాతావరణంలో కేసులను రాజీకి పంపాల్సి ఉంటుందన్నారు. సివిల్ కేసులను ప్రాథమిక దశలోనే మధ్యవర్తిత్వ రాజీకి పంపుతామన్నారు. రాజీకి వచ్చిన కేసులను న్యాయవాదులుమధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించే మార్గాలను కక్షిదారులకు వివరించాలన్నారు. న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ అయితే బాధితుడు చెల్లించిన కోర్టు ఫీజు వాపసు చేస్తారన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు. నగరంలోని న్యాయమూర్తులు ప్రత్యక్షంగాను పాడేరు, అనకాపల్లి జిల్లా న్యాయమూర్తులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మధ్యవర్తిత్వంతో బంధుత్వాలు, స్నేహ బంధాలు దెబ్బతినకుండా, సమయం వృథా కాకుండా కేసుల సత్వర పరిష్కారం పొందవచ్చునిమండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ పి స్వాతి భవాని అన్నారు. గురువారం జాతీయ న్యాయసేవాధికార సంస్థ సూచనతో రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలతో స్థానిక 1,2 న్యాయస్థానాల సముదాయంలో మధ్యవర్తిత్వ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన స్వాతి భవానీ మాట్లాడుతూ, బార్ అసోసియేషన్ సహకారంతో ఈ నెల 16 వరకు అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు ఎస్ వాయునందన, బి ఈశ్వరరావు, డి కనకమహాలక్ష్మి, జి ప్రశాంతి, సూరిబాబు , పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

శ్రీహరిపురం ఆసుపత్రిని ప్రభుత్వమే నిర్వహించాలి

● సమస్యలపై సిపిఎం పాదయాత్రలో జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

పాదయాత్రలో మాట్లాడుతున్న ఎం. జగ్గునాయుడు

ప్రజాశక్తి- ములగాడ : శ్రీహరిపురంలోని 30పడకల జివిఎంసి రిఫరల్ ఆసుపత్రిని కోరమండల్ సంస్థకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించి వైద్యసేవలను మెరుగుపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. గురువారం జివిఎంసి 59వ వార్డు నెహ్రూనగర్ జంక్షన్ వద్ద ప్రజా సమస్యలపై సిపిఎం పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని ఏడు వార్డుల పరిధిలోని దాదాపు రెండు లక్షల మంది ఆరోగ్యానికి పెద్దదిక్కుగా ఉన్న శ్రీహరిపురం జివిఎంసి ఆసుపత్రిలో నిత్యం 500మంది వరకు రోగులు ఎటువంటి ఫీజులు చెల్లించకుండా వైద్యసేవలు పొందేవారన్నారు. దీన్ని జివిఎంసి నిర్వహించకుండా కోరమండల్‌కు అప్పగించడం వల్ల సామాన్య ప్రజలు వైద్యానికి దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ నామమాత్రంగా వైద్యసేవలు అందడం వల్ల అత్యవసర సేవలకు కెజిహెచ్‌కు పరుగులెట్టాల్సిన పరిస్థితుల్లో ఎంతోమంది మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. శ్రీహరిపురం ఆసుపత్రికి కోరమండల్ సంస్థకు అప్పగించకుండా, ప్రభుత్వ అధీనంలోనే నిర్వహిస్తూ, వంద పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని, అవసరమైన వైద్యనిపుణులను నియమించి, ఆధునిక వైద్యపరికరాలు, మందులను సమకూర్చి రౌండ్‌దిక్లాక్ స్పెషలిస్ట్, అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు గత వైసిపి ప్రభుత్వం ఈ ఆసుపత్రిని నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే గణబాబు, కూటమి నేతలు ఆసుపత్రి అభివృద్ధికి హామీనిచ్చారన్నారు. అయితే వాటిని అమలు చేయకుండా కోరమండల్‌కు కట్టబెట్టాలని చూస్తున్న ప్రభుత్వ చర్యలను ఎమ్మెల్యే గణబాబు అడ్డుకోవాలన్నారు. శ్రీహరిపురం రిఫరల్ ఆసుపత్రిలో 17మంది కాంట్రాక్టు వైద్యసిబ్బందికి నెలల తరబడి వేతనాలు అందక కుటుంబపోషణకు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై తగు చర్యలు చేపట్టాలన్నారు.

అదానీ స్మార్ట్‌మీటర్ల బిగింపును అడ్డుకోండి

ఇంట్లో సక్రమంగా తిరుగుతున్న విద్యుత్ మీటర్ల స్థానే ఆదానీ ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్ల బిగింపునకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతిఒక్కరూ ప్రతిఘటించాలని జగ్గునాయుడు పిలుపునిచ్చారు. స్మార్ట్‌మీటర్ల బిగింపుతో విద్యుత్ ఛార్జీల భారం పెరగడంతోపాటు వ్యవహారాలన్నీ ఆన్‌లైన్‌లో కంట్రోల్ సెంటర్ నుంచే సాగిపోయే స్థితిలో ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. ప్రీపెయిడ్‌గా బిల్లులు చెల్లించాల్సిన స్థితిలో రీఛార్జి అయిపోయిన వెంటనే కరెంట్ కట్ అయిపోతుందన్నారు. అంతేకాక విద్యుత్ వాడకం ఒక్కటే అయినా, పగలు, రాత్రి వేళల్లో బిల్లుల్లో తేడాలతో వినియోగదారులకు అదనపు భారం పడక తప్పదన్నారు. అంతేకాక స్మార్ట్‌మీటర్లకయ్యే ఖర్చును కూడా వినియోగదారుడే వాయిదాల పద్ధతిలోనే భరించాల్సి వస్తుందన్నారు. సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి పైడిరాజు మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతంలోని ఏడు వార్డుల పరిధిలో ఈనెల 14 వరకు సిపిఎం పాదయాత్ర సాగుతుందని, ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. 59వ వార్డు సిపిఎం కార్యదర్శి ఆర్ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ పాదయాత్రల్లో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఈనెల 18,19 తేదీల్లో సచివాలయ వద్ద ధర్నాలు, నిరసనల్లో ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. పాదయాత్రలో సిపిఎం మల్కాపురం జోన్ నాయకులు. బూడి శ్రీను, పి.రామారావు, ఆర్.విమల ఏరియా కార్యదర్శులు జె. రామనాయుడు, దున్న రాజేష్, యు. రాజు, రామకృష్ణ ప్రశాంత్, సుభానికుమార్, ప్రజానాట్య మండలి నాయకులు గంగాధర్, బి ప్రసాద్ పాల్గొన్నారు.

గీతంలో మెటల్ కాస్టింగ్ ప్రయోగశాల

మెటల్ కాస్టింగ్ ప్రయోగశాల ప్రారంభోత్సవంలో క్రిష్ శరవణన్

ప్రజాశక్తి-మధురవాడ :కేంద్ర ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ అల్యూమినియం రీసైక్లింగ్ ప్రాజెక్టులో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన అధునాతన మెటల్ కాస్టింగ్ ప్రయోగశాలను గురువారం గీతం ప్రో విసి ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సమక్షంలోఆటోమోటివ్ కాంపోనెంట్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎసిఎంఎ) ప్రాంతీయ అధిపతి, డైరక్టర్ క్రిష్ శరవణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక రంగం ఎదుగుతున్న దశలో విద్యార్థులు, పరిశోధకులు, కంపెనీలు ఈ టెక్నాలజీలో నూతన ఆవిష్కరణలకు దారితీయాలని సూచించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్,కోర్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ డీన్ మరియు అల్యూమినియం రీసైక్లింగ్ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ ఎ.కె.ప్రసాదరావు, గీతం ఆర్‌అండ్‌డి విభాగం సంయుక్త సంచాల కులు ప్రొఫెసర్ గణపతి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. రాజేశ్వరరెడ్డి, సీనియర్ ప్రొఫెసర్లు ఎంఆర్‌ఎస్ .సత్య నారాయణ, బిఎస్.మూర్తి పాల్గొన్నారు. ఎసిఎంఎ ప్రాంతీయ అధికారి క్రిష్ శరవణన్ మాట్లాడుతూ ఆటోమోటివ్ రంగంలో ప్రపంచంలో భారత్ నాలుగో స్థానంలో ఉందని, గడిచిన దశాబ్దిలో ఎగుమతులు శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం యువతకు అవకాశాలు పెరుగుతున్నా యన్నారు. దేశంలోని 200కు పైగా సాంకేతిక విద్యా సంస్థలతో ఎసిఎంఎ అనుబంధం కలిగి ఉన్నారు.. గీతం విశ్వవిద్యాలయంతో త్వరలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. గీతం అల్యూమినియం రీసైక్లింగ్ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ ఎ.కె.ప్రసాదరావు మాట్లాడుతూ అల్యూమినియం వ్యర్థాల నుంచి పారిశ్రామిక ఉత్పత్తుల తయారీ గీతం ప్రాజెక్టు లక్ష్యమన్నారు. దేశంలో ఈ తరహా ప్రాజెక్టు ఇదే ప్రథమమన్నారు.

'గిరి' భక్తుల సేవలో స్మార్ట్ సిటీ రోటరీ క్లబ్

భక్తులకు స్నాక్స్ పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ప్రజాశక్తి - విశాఖపట్నం : సింహగిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు స్మార్ట్‌సిటీ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బిస్కట్స్, చిప్స్, ఇతర తినుబండారాలను అందజేశారు. ఇటీవల కొత్తగా ఎన్నికైన క్లబ్ కార్యవర్గం తొలిసారిగా సింహగిరి భక్తుల సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు వేణు, సెక్రటరీ బి.రవీంద్రరావు, ట్రెజరర్ డబ్ల్యువి రామ్మోహనరావు, మాజీ అధ్యక్షులు మురళి ఆధ్వర్యంలో భక్తులకు తినుబండారాల వితరణలో క్లబ్ సభ్యులతోపాటు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

కంప్యూటర్, ప్రింటర్ వితరణ

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, పెద నాగమయ్యపాలెం గ్రామ సచివాలయానికి చిప్పాడ దివీస్ యాజమాన్యం సుమారు రూ 71,500 విలువ గల కంప్యూటర్, ప్రింటర్‌ను అందజేసింది. గురువారం సచివాలయ కార్యదర్శికి సంస్థ ప్రతినిధి ఎ శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో సిఎస్‌ఆర్ ప్రతినిధి కె.నరసింహ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంసంగ్ ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్లు విడుదల

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ రూపొందించిన ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్లను విశాఖలో విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిధి టిఎం.రాయ్ మాట్లాడుతూ, 2019లో మొదటిసారిగా గెలాక్సీ జెడ్ ఫోల్డ్‌తో ప్రారంభమైన ఫోల్డబుల్ సిరీస్ మరింత ముందుకు తీసుకెళ్తే క్రమంలో గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ఫోన్ 8.2 డిస్‌ప్లే కలిగి, ఆండ్రాయిడ్ వెర్షన్ 15తో, 200 మెగాపిక్సల్ కెమెరా, 4400 ఎంఎహెచ్ బ్యాటరీ, 12 జిబి రామ్, 256 జిబి స్టోరేజ్‌తో ప్రాథమికంగా లభిస్తుందని వివరించారు. భారత మార్కెట్లోకి విడుదల చేసినప్పటికీ ఈ నెల 26వ తేదీ నుంచి వీటి అమ్మకాలను ప్రారంభిస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి హామీ

ప్రజాశక్తి- పెందుర్తి: జివిఎంసి 97వ వార్డు సుజాతనగర్ బర్మన్‌నగర్ కాలనీలో విద్యుత్తు, తాగునీరు, రోడ్లు, కాలువలు, పాఠశాల వంటి మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎ హామీ ఇచ్చినట్లు సిపిఐ నాయకులు ఆర్ శ్రీనివాసరావు వై రాంబాబు తెలిపారు. బర్మన్ నగర్ కాలనీ సమస్యలపై కొన్నాళ్లుగా పోరాటం చేస్తున్నా ఫలితం లేకపోయింది. దీంతో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, ఎన్.క్షేత్రపాల్, వై. రాంబాబు, బర్మన్ నగర్ సంఘం అధ్యక్షుడు వై. త్రినాథ్ తదితరుల బృందం విజయవాడ పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణ మూర్తిలకు సమస్యలను వివరించడంతో వారు చంద్రబాబును కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారని నేతలు తెలిపారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-మునగపాక

వ్యవసాయ మోటార్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు (అదాని మీటర్లు) రద్దు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ మండలంలోని వెంకటాపురం గ్రామంలో రైతులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమర్చిన తర్వాత వ్యవసాయ రైతులకు ఒక్కొక్కరికి రూ.20వేలు నుండి రూ.22 వేలు విద్యుత్ బిల్లులు వస్తున్నాయని తెలిపారు. ఇది చాలదన్నట్లుగా మండలంలోని పలు గ్రామాలలో ఇప్పటికే వ్యాపార సంస్థలకు సంబంధించి అదాని మీటర్లు అమర్చారని, గృహాలకు కూడా అదాని మీటర్లు బిగించేందుకు ప్రణాళిక జరుగుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ స్మార్ట్ మీటర్ల రద్దు చేస్తామని, విద్యుత్ బిల్లులు ఉండవని ఎన్నికల్లో వాగ్దానం చేశారని, నారా లోకేష్ అయితే స్మార్ట్ మీటర్ల ధ్వంసం చేయాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కాని నేడు అధికారంలోకి రాగానే విద్యుత్ బిల్లులను భారీగా పెంచవారని, స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అదాని స్మార్ట్ మీటర్లు రద్దు చేయడంతో పాటుగా విద్యుత్తు బిల్లులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు నక్కరాజు సత్యారావు, వండారి నూకరాజు, కడియం దివాకర్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రైతులు

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న దృశ్యం

పలు ప్రాంతాల్లో ఆహార కమిషన్ సభ్యుల తనిఖీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలు పర్యవేక్షణలో భాగంగా గురువారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు అనకాపల్లిలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. అనకాపల్లి గాంధీ నగర్, తుమ్మపాల, అనకాపల్లి గవరపాలెం, రామ జోగిపేట, సాధకమ్మ పేట, గౌరీ సంఘం రోడ్డు, పార్కు సెంటర్, నాగవంశం వీధి ప్రాంతాల్లో రేషన్ డిపోలు, అంగన్వాడీలు కేంద్రాల్లో ఈ తనిఖీలు నిర్వహించారు. గాంధీనగర్ వద్ద గల రేషన్ డిపోలో రికార్డులు పరిశీలించి సక్రమంగా ఉన్నాయని తెలియజేశారు. తుమ్మపాల రేషన్ డిపోలో తూనికల శాఖ సిబ్బంది డిపోలో ఉన్న తూనిక యంత్రం లైసెన్స్ సక్రమంగా లేని కారణంగా కేసు కట్టాలని అధికారులకు ఆదేశించారు. గవరపాలెం డిపోను కూడా పరిశీలించారు. గవరపాలెంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. గౌరీ సంఘం రోడ్డు వద్ద గల అంగన్వాడిలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జీవీఎంసీ ఎస్ఎస్ఆర్‌వి స్కూల్లో రికార్డుల విషయంలో వ్యత్యాసాలు మూలంగా హెచ్ఎంను హెచ్చరించారు. చివరగా జీవిఎంసి టౌన్ గర్ల్స్ హైస్కూల్లో స్టాక్ రికార్డులు పరిశీలించి ఆహార నాణ్యతను పరీక్షించారు. ఆహార మెనూలో నాణ్యత పెంచాలని ఆదేశించారు. తప్పిదాలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై, ఐసిడిఎస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ తదితర అధికారులు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు

ఉపాధి హామీతో ఫలసాయం మొక్కల పెంపకం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఫలసాయం మొక్కలు పెంచుకొని లబ్ధిపొందాలని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు అన్నారు. మండలంలోని కొండపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామానికి చెందిన పెదిరెడ్ల లక్ష్మికి మంజూరైన కొబ్బరి మొక్కలను స్థానిక నాయకులతో కలిసి గురువారం ఎమ్మెల్యే నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చకర్ల తాతీలు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపిపి దాకారపు నాగేశ్వరి దేవి, పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గోకువాడ కోటేశ్వరరావు, జనసేన నాయకులు రమేష్, ఎంవివి సత్యనారాయణ, దొండ గిరిబాబు, శ్రీరామ్మూర్తి, ఏపీఓ వరహాలు బాబు, అడ్డూరి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

లుపిన్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి

ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ ఫార్మాసిటీలోని లుపిన్ ఫార్మా కంపెనీలో జూలై 8వ తేదీ అర్ధరాత్రి చోటు చేసుకున్న ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. లుపిన్ ఫార్మా కంపెనీ వద్ద గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో గనిశెట్టి మాట్లాడుతూ ప్రమాదంలో తీవ్ర అస్వస్థతకు గురైన కార్మికుడు పి.లక్ష్మణ్ కుమార్‌కు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రమాదం జరిగిన విషయాన్ని యాజమాన్యం బయటకు పొక్కకుండా దాచిపెట్టిందని పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన కార్మికుని ఆరోగ్యం కుదుటపడే వరకు పూర్తి వేతనం చెల్లించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. భద్రతా ప్రమాణాల పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని గనిశెట్టి ఆరోపించారు. ప్రమాదంపై సమగ్ర విచారణ కోసం ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవెన్యూ, పోలీస్ శాఖలపై ఒత్తిడి తెచ్చి తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న గనిశెట్టి సత్యనారాయణ

డైట్‌లో ఐజిబిసి స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) స్టూడెంట్ చాప్టర్‌ను ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం ఐజిబిసి చాప్టర్ చైర్మన్ డాక్టర్ కె కుమార్‌రాజు హాజరై మాట్లాడారు. ఇంజనీరింగ్‌లో స్థిరమైన అభివృద్ధి. గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని తెలిపారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఆధునిక నిర్మాణంలో పర్యావరణ అనుకూల ప్రాముఖ్యతను, హరిత విప్లవాన్ని నడిపించడంలో విద్యార్థుల పాత్ర ముఖ్యమైనదని చెప్పారు. ఐజీబీసీ విశాఖపట్నం చాప్టర్ సహ-చైర్మన్ కోటేశ్వరరావు పీలా, సివిల్ ఇంజనీరింగ్ పద్ధతులలో గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు, స్థిరత్వం, ప్రాముఖ్యతపై కీలక ప్రసంగాలు చేశారు. ఐజీబీసీ అసోసియేట్ కౌన్సెలర్ దత్తా ఐజీబీసీ ప్రాముఖ్యతను పీపీటీ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి భార్గవి, పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై కార్యక్రమం

ఈ సందర్భంగా కంప్యూటర్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా అసోసియేట్ డైరెక్టర్, ఎక్సెంచర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, బెంగళూరు డాక్టర్ సురేష్ అడిగా హాజరై విద్యార్థులతో చర్చలు జరిపారు. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్, లీడర్‌షిప్, నెట్‌వర్కింగ్ స్కిల్స్ లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డైట్ చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ ఆర్. వైకుంఠ రావు, సిఎస్ఇ విభాగాధిపతి కె.సుజాత, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కొత్తపెంట, ములకలపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ ఎం.వి.సువర్ణరాజు గురువారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో పరిసరాలను, డ్రైనేజీలను పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సందర్శించి, హరిత రాయబారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం కారణంగా వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, పంచాయతీ కార్యదర్శి మంగపతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కొబ్బరి మొక్కల కంచె ధ్వంసం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది సంతబయలులో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలు పెంపకానికి ఏర్పాటు చేసిన సిమెంట్ స్తంభాల పెన్సింగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గతంలో ఆదివారం పూట వారపు సంత (పశువుల సంత) నిర్వహించేవారు. కోవిడ్ తర్వాత సంత క్రమేపి కనుమరుగు అయిపోయింది. దీంతో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలు నాటి చుట్టూ 60 సిమెంట్ స్తంభాలతో పెన్సింగ్ నిర్మించారు. గుర్తు తెలియని వ్యక్తులు పెన్సింగ్‌ను ధ్వంసం చేసి స్తంభాలను విరగగొట్టారు. దీనిపై బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు స్థానిక సర్పంచ్ కె.కామలక్ష్మి తెలిపారు.

ఫిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.హైమవతి గురువారం సందర్శించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సమీక్షించి, రికార్డ్స్, రిపోర్ట్స్ పరిశీలించారు. పిహెచ్‌సిలో సంస్థాగత ప్రసవాలు ఎక్కువగా జరిగేటట్టు చూడాలని సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి శతశాతం సాధించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్.సుమ, ఆరోగ్య బోధకులు ఎంఎస్‌వి.ప్రసాద్, డిప్యూటీ హెఈఓసిసి ఎస్.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వంతెన ప్రమాదాలతో ఆందోళన

అనకాపల్లి- సబ్బవరం బ్రిడ్జి నిర్వహణ లోపం

నిర్వహణలోపంతో ఉన్న రేబాక బ్రిడ్జి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

గుజరాత్‌లోని వడోదర వంతెన కూలిపోయిన ప్రమాదం అంతటా కలవరపరుస్తుంది. ఈ నేపధ్యంలో బ్రిడ్జిలపై ప్రయాణం అంటేనే ఆందోళన నెలకొంటుంది. అనకాపల్లి జిల్లాలో నిత్యం రద్దీగా ఉండే రేబాక వంతెన ఇదే రీతిలో కలవరపరుస్తుంది. అధికారులు పట్టించుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలోని అనకాపల్లి-సబ్బవరం బ్రిడ్జి పరిస్థితి పరిశీలిస్తే సమస్య స్పష్టంగా కనిపిస్తోంది. కొన్నేళ్లుగా జీవీఎంసీ, హైవే అథారిటీ ఇక్కడ నిర్వహణను పూర్తిగా పక్కన పెట్టేశాయి. ఈ బ్రిడ్జి మీదుగా రోజూ వందలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ బ్రిడ్జిపై మొక్కలు పెద్దగా పెరిగి వక్షాలుగా మారిపోతున్నాయి. వాస్తవానికి ఇది జాతీయ రహదారి (పాత ఎన్‌హెచ్) మార్గంగా కాగా, ప్రయాణికుల రద్దీ ఏ మాత్రం తగ్గలేదు. పెరిగిన వృక్షాల వేళ్ల క్రమంగా బ్రిడ్జి కాంక్రీటు నిర్మాణంలోకి చొచ్చుకుపోతుండగా, ఇది భవిష్యత్తులో బ్రిడ్జి నిర్మాణాన్ని బలహీనపరచే ప్రమాదం ఉందని ఇంజనీర్లు హెచ్చరిస్తున్నారు. నిర్వహణ లేకపోవడం వల్ల తడిచిన ప్రదేశాల్లో లోపాలు ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కన్నా ముందస్తు చర్యలు తీసుకోవడమే మంచిదని పలువురు అంటున్నారు. ఇలాగే వదిలేస్తే బ్రిడ్జిపై అధికారుల నిర్లక్ష్యం మరింత కాలం కొనసాగితే, అది మరొక వడోదర లాంటి దుర్ఘటనకు దారితీసే ప్రమాదం ఉంది.

పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి

బ్రిడ్జిపై మొక్కలు వృక్షాలుగా పెరిగిపోతున్నాయి. మొక్కలు తొలగించే చర్యలు వెంటనే చేపట్టాలి. లేకుంటే బ్రిడ్జి కూలిపోయే అవకాశాలు తప్పక ఉంది.

-పడాల కోటి, అనకాపల్లి

నిత్యం రద్దీగా వంతెన

నిత్యం వందలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. భారీ వాహనాలు కూడా దీనిపై వెళ్తున్నాయి. వెంటనే నిర్మాణ పరంగా విఫలమైన భాగాలను గుర్తించి మరమ్మతులు చేయాలి. జీవీఎంసీ, హైవే అథారిటీలు సమన్వయంతో పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టాలి. లేకుంటే ప్రమాదం తప్పదు.

- నాగు, అనకాపల్లి

మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలిసిన ఆర్ఎంపి వైద్యులు

ఆర్ఎంపిలకు శిక్షణపై హర్షం

ప్రజాశక్తి-చోడవరం : గ్రామీణ వైద్యుల (ఆర్ఎంపి)కు శిక్షణపై త్వరలో ఒక కమిటీ వేయనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎఫ్ఎపి (ఫస్ట్ ఎయిడ్ ప్రాక్టీషనర్స్) అసోసియేషన్ సలహాదారులు డాక్టర్ ఎన్ఎల్ రావు, వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ సుగుణేశ్వరి, సెక్రటరీ అమిత్ కుమార్ తెలిపారు. ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వడం వలన ప్రాథమిక వైద్య సేవలు ప్రజలకు అందడంలో సులువు అవుతాయని పేర్కొన్నారు. దీనివలన గ్రామీణ వైద్యులకు తగిన గుర్తింపు వస్తుందని, ఎంతో కాలం నుండి గ్రామీణ వైద్యులు పోరాడుతున్నట్లు వారు గుర్తు చేశారు.

టిడిపి రావికమతం మండల పరిశీలకునిగా చిటిమిరెడ్డి

చిటిమిరెడ్డి

ప్రజాశక్తి-దేవరాపల్లి : తెలుగుదేశం రావికమతం మండల పరిశీలకునిగా పార్టీ మండల మాజీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నేపధ్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను ఘనంగా అభినందించారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, నిరంతర పోరాట స్ఫూర్తి, కార్యకర్తల పట్ల కలిగిన అనురాగం ఈ బాధ్యతకు అర్హత కలిగించాయని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

రేపు పలు మండలాల్లో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని సబ్బవరం-1 సెక్షన్, 33/11కెవి సబ్బవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ సబ్బవరం టౌన్ -1, టౌన్ -2 ఫీడర్ల పిఎంఐ కారణంగా ఎల్సీ ఇవ్వడం వలన విద్యుత్ సరఫరా శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలోని సబ్బవరం, పెద నాయుడుపాలెం, గొల్లలపాలెం, ఆదిరెడ్డిపాలెం, చిన్నయ్యపాలెం, గొర్లివానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.

కశింకోట : కశింకోట మండలం తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని కన్నూరుపాలెం సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు పనులు కారణంగా శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కశింకోట ఈఈ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని వల్ల కన్నూరుపాలెం, తీడ, చరకమ, లాలం కొత్తూరు సుందర్యపేట, ఆనందపురం, జీ.భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కొత్త అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం వడ్డాది, రాజాం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో లైన్ల మరమ్మతులు, చెట్లు తొలగింపు నిమిత్తం శుక్రవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ సోమరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డాది, బంగారుమెట్ట, లోపూడి, పీడీ పాలెం, కోమళ్లపూడి, కెపి అగ్రహారం, గున్నంపూడి, పెద్దమదిన, చిన్నమదిన, కొండపాలెం, చిన అప్పన్నపాలెం, బుచ్చయ్యపేట, దిబ్బిడి తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.

మలేరియాతో బాలుడు మృతి

ప్రజాశక్తి-చోడవరం : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ మండలం రంగబయలు పంచాయతీ కూసంపూడి గ్రామానికి పూజారి రాజేష్ (10) అనే బాలుడు మలేరియా జ్వరం, రక్త హీనతతో మృతి చెందాడు. రక్తహీనతతో బాధపడుతున్న రాజేష్‌కు మలేరియా జ్వరం వచ్చింది. పాడేరు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో చోడవరంలో రాజేష్ మరణించాడు. దీంతో తండ్రి చినజైరాం బోరున విలపించాడు.

టిడిఆర్ బాండ్లను వ్యతిరేకిస్తూ

నేడు 24 గంటల నిరాహార దీక్ష

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్వాసితులకు టిడిఆర్ బాండ్ బాండ్లు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ మునగపాక మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుండి 24 గంటల నిరాహార దీక్ష చేస్తున్నట్లు సిపిఎం మండల కన్వీనర్ ఆర్.రాము, నాయకులు కె సోమునాయుడు, మునగపాక మండల నాయకులు ఎస్.బ్రహ్మాజీ తెలిపారు. ఈ మేరకు హరిపాలెం గ్రామంలో గురువారం రహదారి విస్తరణ బాధితులతో సిపిఎం సీనియర్ నాయకులు కే రామ సదాశివరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము, సోమునాయుడు, బ్రహ్మజీ మాట్లాడుతూ అచ్చుతాపురం -అనకాపల్లి రోడ్డు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇల్లు, షాపులు, భూములు, స్థలాలు కోల్పోయిన వారందరికీ ఒకేసారి నష్టపరిహారం నగదు లేదా చెక్కు రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వాసితులకు నగదు రూపంలో నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పి ఏకపక్షంగా టిడిఆర్ బాండ్ ఇస్తామని చెప్పడం నిర్వాసితులను దగా చేయడమే అవుతుందన్నారు. రహదారి విస్తరణలో గృహాలు కోల్పోతున్న నిర్వాసితులకు ఇల్లు కట్టుకోవాలంటే టిడిఆర్ బాండ్లు ఎందుకు పనికిరావని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో టిడిఆర్ బాండ్లు ఇవ్వడం వలన నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులు అంగీకరించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. టిడిఆర్ బాండ్లను గ్రామ సభలలో నిర్వాసితులు వ్యతిరేకించినట్లు గుర్తు చేశారు. చట్టాన్ని కాదని ఎటువంటి తొందరపాటు చర్యలు చేపట్టినా నిర్వాసితులు దేనికైనా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించి నిర్వాసితులను రోడ్డున పడేసినట్లయితే చేస్తే ఊరుకోమన్నారు. పిడిఆర్ బాండ్లు, టిడిఆర్ బాండ్లు ఎవరూ తీసుకోరని స్పష్టం చేశారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం మునగపాకలో తలపెట్టిన 24 గంటల దీక్షను నిర్వాసితులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శరవం కనుమనాయుడు, కాండ్రేగుల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

పశు గ్రాసం సాగుపై అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న పశుసంవర్ధకశాఖ సిబ్బంది

ప్రజాశక్తి-కశింకోట : పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కసింకోట మండలంలోని ఎన్ఎస్‌పేట గ్రామంలో పశు గ్రాస వారోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భంగా అనకాపల్లి పశువైద్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి.సౌజన్య వివిధ పశు గ్రాస రకాలు, వాటి సాగు, పశుగ్రాసం నిలువ చేసే పద్ధతి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నరసింగబిల్లి పశు వైద్య అధికారి ఆల్ఫాన్స్ జార్జ్, రైతులు పాల్గొన్నారు.

చీడికాడ : మేలు రకం పశు గ్రాసంతో అధిక పాల దిగుబడి వస్తుందని పశుసంవర్ధక లైవ్ స్టాక్ ఆఫీసర్ సత్యం అన్నారు. మండలంలోని జైతవరం గ్రామంలో పెద గోవాడ పశు వైద్య అధికారి పర్యవేక్షణలో పశు గ్రాస వారోత్సవాల సందర్భంగా గురువారం పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి, ఎంపీటీసీ ముత్యాల నాయుడు అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈనెల 14వ తేదీ వరకు పశు గ్రాస వారోత్సవాలు జరుగుతాయన్నారు. సబ్సిడీ పశు గ్రాస విత్తనాలు, జొన్న , పిల్లి పెసర వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు.

నర్సీపట్నం టౌన్ : మండలంలోని అమలాపురం గ్రామంలో పశుగ్రాసాల సాగుపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, నాణ్యమైన పశుగ్రాసాలతో పశువులకు అన్ని రకాలైన పోషకాలు అందుతాయన్నారు. మంచి పోషక విలువలు కలిగిన కొన్ని రకాల గడ్డి జాతులు వాడడంతో దాణ ఖర్చులను తగ్గించవచ్చునన్నారు. వేములపూడి పశువైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ, ఎండు గడ్డిలో పోషక విలువల పెంపుపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పశు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

విలేజ్ క్లినిక్ భవన నిర్మాణం చేసేదెప్పుడు?

గ్రౌండ్ లెవెల్‌లో ఇనుప ఊచల దశలోనే నిలిచిపోయిన వైనం

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం ఇ.చౌడవాడ (కన్నూరుపాలెం) గ్రామంలో విలేజ్ క్లినిక్ భవనం నిర్మాణం గ్రౌండ్ లెవెల్‌లో పిల్లర్స్ దశలోనే నిలిచిపోయింది. గత వైసిపి ప్రభుత్వం ఈ గ్రామంలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనం మంజూరు చేసింది. చాలా గ్రామాల్లో విలేజ్ క్లినికల్ భవనాలు నిర్మాణం పూర్తయి సేవలు అందిస్తుండగా, ఇ.చౌడువాడలో మాత్రం గోతులు తవ్వి గ్రౌండ్ లెవెల్‌లో పిల్లర్స్ వేయడానికి ఇనుప ఊచలు వేసి వదిలేశారు. ఈ విలేజ్ క్లినిక్ నిర్మాణం పూర్తయితే సుమారు 12 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. గ్రామంలో ఉన్న ఆయుష్ ఆసుపత్రికి కొంత మంది వెళ్తున్నా, అల్లోపతి వైద్యం, ఇంగ్లీష్ మందులు అవసరమైన వారికి వైద్య సేవలు ఇక్కడ అందుబాటులో లేకపోవడం వల్ల తాళ్ళ పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లవలసి వస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది పూర్తయినా ఈ విలేజ్ క్లినిక్ భవన నిర్మాణంపై దృష్టి పెట్టలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా అధికారులు విలేజ్ క్లినిక్ భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

ఊచలు వేసి వదిలేసిన దృశ్యం

మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సిఎం బూడి

'కూటమి నాయకుల గుండెల్లో గుబులు'

ప్రజాశక్తి-దేవరాపల్లి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం చూస్తే, కూటమి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం 'బాబు షూరిటీ- మోసం గ్యారంటీ' అనే అంశంపై దేవరాపల్లి మండలం తారువ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా, నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని బూడి కోరారు. కూటమి ప్రభుత్వం మోసాలపై గ్రామస్థాయిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, క్యూఆర్ కోడ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాధ్, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ పరిశీలకులు శోభా హైమావతి, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని సబ్బవరం పంచాయితీ శివారు ఆదిరెడ్డిపాలెం, గాలి భీమవరం, బంగారమ్మ పాలెం, ఆర్ పి అగ్రహారం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జి పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గండి వంశీదీప్, గండి ముత్యాలనాయుడు, బర్ల్కానసాయినాదరావు, పిబివిఎస్ఎన్ రాజు, గండి దేముడు, కోరాడ శ్రీనివాసరావు, కోటన అప్పారావు, వాకాడ కనకరాజు, పల్లి రామారావు, దాడి కన్నం నాయుడు, దొడ్డి సూర్యప్రకాశరావు, దొడ్డి రాజ్‌కోటి, రావలమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ మాజీ సర్పంచ్ రాజి అప్పారావు 3వ వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులు గురువారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్‌గా రాజి అప్పారావు చేసిన సేవలను ప్రస్తుత సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు కొనియాడారు. సుమారు 300 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ రాజేష్, హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఈర్లే అప్పారావు, రాజి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న రాజి అప్పారావు కుటుంబ సభ్యులు

ఘనంగా పేరెంట్, టీచర్స్ సమావేశాలు

అనకాపల్లిలో హాజరైన ఎమ్మెల్యే, అధికారులు

ప్రజాశక్తి-విశాఖపట్టణం : పిల్లల లక్ష్య సాధనలో తల్లిదండ్రుల తోడ్పాటు చాలా అవసరమని, వారే తొలి గురువులని, వారి అలవాట్లు, నడవడిక పిల్లలపై చాలా ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. చినగదిలి మండలం తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల శక్తి సామర్థ్యాలు, లక్ష్యాలు, ఇతర అంశాల గురించి తెలుసుకోవటం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒకరినొకరు అర్థం చేసుకొని చిన్నారులకు బంగారు భవిష్యత్తును అందించటమే ఈ పేరెంట్- టీచర్ మీటింగుల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. పిల్లలు బడి నుంచి వచ్చాక వారితో ప్రత్యేకంగా మాట్లాడాలని, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయన్నారు. ఎపిసి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : కెడిపిఎం హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వివిఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి.ప్రణవ్‌గోపాల్ హాజరయ్యారు. జివిఎంసి 18వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ మంగవేణి మాట్లాడారు.

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పిటిఎం 2.0ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభతో వెల్లూరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీటు సంపాదించిన కాలేజీ విద్యార్థులు ఎం త్రిలోక్, కె రాకేష్‌లను ఎమ్మెల్యే అభినందించారు.కళాశాల ప్రిన్సిపల్ పి రామ్ ప్రసాద్, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా .అప్పల కొండ, జెడ్‌సి బమ్మి అయ్యప్ప నాయుడు, తహశీల్దార్ పైలా రామారావు, ఎంఇఒ శివరాణి పాల్గొన్నారు.

కొమ్మాది: 5వ వార్డు పరదేశి పాలెం, బోరవానిపాలెం, మారికవలస, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ, శివశక్తి నగర్, బొట్టవానిపాలెం, నగరం పాలెం, సాయిరాం కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగులో కార్పొరేటర్ హేమలత పాల్గొన్నారు

గోపాలపట్నం : స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థిగా మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆటపాటల పోటీలను తిలకించారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు.

సీతమ్మధార :మధురానగర్ హైస్కూల్, సీతమ్మధార ఎన్ఎంసిహెచ్ స్కూల్‌లో మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, శ్యామల దీపిక, , స్కూల్ ప్రిన్సిపాల్ రాము, సునీత పాల్గొన్నారు.

పద్మనాభం: .రెడ్డిపల్లి, రేవిడి, అనంతవరం. జిల్లా పరిషత్ హై స్కూళ్లలో టీచర్స్, పేరెంట్స్ మీటింగ్‌లో మాజీ జెడ్‌పిటిసి కసిరెడ్డి దామోదరరావు, సాయిబాబు పాల్గొని, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అరిలోవ : 13వ వార్డు శ్రీ కృష్ణాపురం, పైనాపిల్ కాలనీ, రామకృష్ణాపురం, ఆరిలోవ కాలనీ ఎంపిపి స్కూల్స్‌లో మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్‌లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపల్స్ ముత్యాల నాయుడు, దేవుడు బాబు పాల్గొన్నారు.

పెందుర్తి : 94వ వార్డు వేపగుంట ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే మీటింగ్‌లో ఆటలపోటీల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలాజీ హోటల్ అధినేత, టిడిపి సీనియర్ నాయకులు రాము ఆర్థిక ప్రోత్సాహంతో జిల్లా ర్యాంకర్లు శ్రీవేదకు రూ.15వేలు, శ్రీవర్షిణికి రూ.పది వేలు, యోగేశ్వరకు రూ.ఐదు వేలు, ట్రిపుల్ ఐటి సీటు సాధించిన బాలికకు రూ.ఐదు వేలు ఆర్థికసాయం కార్పొరేటర్ బల్ల శ్రీనువాసరావు అందజేశారు.నగర మేయర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ములగాడ : స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో 'మెగా పేరెంట్ టీచర్' సమావేశంలో సైబర్ నేరాలపై తల్లితండ్రులకు కళాశాల లెక్చరర్ వై. అనసూయదేవి అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల సిస్టర్ జానిస్, సిస్టర్ సంధ్య, ఎ. ఆదిలక్ష్మి, సుధా, వసంతకుమారి పాల్గొన్నారు.

మధురవాడ : సునీల్ శర్మ కాలనీ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాల్లో విశాఖ ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ చర్యలను వివరించి, ప్రశంసించారు.

ఉక్కునగరం : అగనంపూడి, కొండయ్య వలస, కూర్మన్నపాలెం, వడ్లపూడి, స్టీల్ ప్లాంట్ తదితర పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగాయి. 87 వార్డులో కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు.

ఆనందపురం: స్థానిక భారతి విద్యానికేతన్‌లో పేరెంట్స్ మీటింగ్‌లో సర్పంచ్ చందక లక్ష్మి, ఎంపిటిసి కొట్యాడ రమాదేవి, పాఠశాల డైరెక్టర్ దొంతల రామారావు, కరస్పాండెంట్ దొంతల కాసులమ్మ, పాల్గొన్నారు. ఆనందపురం ప్రభుత్వ హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. తండ్రిని కోల్పోయిన ఇద్దరు విద్యార్థుల చదువుకు పూర్వ విద్యార్థులు గంటా బాలాజీ, ఎన్ఆర్‌ఐ దేవి వెంకటశిరీష పంపిన రూ.25 వేల సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. డిఇఒ.ప్రేమ కుమార్, ఎస్ఎస్ఎ ఎపిడి చంద్రశేఖర్, హెచ్ఎం కామేశ్వరరావు, ఎంపిడిఒ జానకి, ఎమ్మార్వో శ్రీనుబాబు, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.గుడిలోవ విజ్ఞాన విహార్‌లో మెగా పేరెంట్స్ సమావేశం జరిగింది.

ఉక్కునగరం : 79 వ వార్డు పరిధి లంకల పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్‌లోకార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొన్నారు. గతేడాది నాలుగు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన విద్యార్థుల స్ఫూర్తితో బాగా చదవాలని ఆకాంక్షించారు.

గొలుగొండ:విద్యార్థుల విద్యలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ, పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు అధిక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి గ్రామంలో పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు, నాయకులు నెలకు ఒకసారి సమావేశమై పాఠశాల సమస్యలపై చర్చించవలసిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, హెచ్ఎం కృష్ణప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ లగుడు రాజుల నాయుడు, సర్పంచ్ లోచల సుజాత, టిడిపి మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సూర్యచంద్ర, మాజీ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ పాల్గొన్నారు. శివపురంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతల పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

నక్కపల్లి:విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ మీట్ లో ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని, ప్రహరీ గోడ ఎత్తు చేయాని, కళాశాల గ్రౌండ్ ఎత్తు చేయాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీవిద్య హోం మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవిద్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివయ్య, టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, జనసేన నేత శివ దత్, డిఆర్‌డిఎ పిడి శచీదేవి, తహసీల్దార్ నరసింహ మూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, ఎంఈఓ నరేష్ పాల్గొన్నారు.

నర్సీపట్నం:విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి అన్నారు. శివపురం పాఠశాల వద్ద పి టి ఆర్ టి యు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైట్ యూనిఫామ్ తో పాటు ఐడి కార్డ్స్ డైరీలను అందించారు. ప్రధానోపాధ్యాయులు సాంబరాజు ఇంద్రావతి, నూకాంబిక దేవస్థానం చైర్మన్ శ్రీనివాసరావు, పాఠశాల విద్య కమిటీ అధ్యక్షులు జానకిరామ్ పాల్గొన్నారు.

గొలుగొండలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం టౌన్: మున్సిపల్ బిడి లో మెగా పేరెంట్స్ మీట్ హెడ్ మాస్టర్ కేవీ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టౌన్ జనసేన పార్టీ ప్రెసిడెంట్ అద్దేపల్లి గణేష్, జనసేన జనరల్ సెక్రటరీ మారిశెట్టి రాజా, టీడీపీ 8వ వార్డ్ ఇంచార్జి నీటికొండ గోవింద్, స్కూల్ చైర్మన్ స్వప్న , వైస్ చైర్మన్ యశోద కృష్ణ పాల్గొన్నారు.

నాతవరం:మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్‌కి తహసిల్దార్ ఏ వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి-2 కే. వరహాల బాబు హాజరయ్యారు. చమ్మచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాశవు శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి నాయకులు అప్పన సత్యనారాయణ, అప్పన విజయభాస్కర్ ఎస్ఎంసి చైర్మన్ అప్పారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నక్కపల్లి :మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ నరేష్, తహసీల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు తదితర అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఉద్దండపురం మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు బచ్చల రాజు మాట్లాడారు.

చీడికాడ:ఏపీ మోడల్ ఉన్నత పాఠశాల అండ్ కాలేజీ, జి .కొత్తపల్లి కేజీబీవీ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కోటవురట్ల:మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, మండల ప్రత్యేక అధికారిని శోభారాణి, ఎంఈవో రామారావు, తహసిల్దార్ తిరుమల బాబు, మాజీ ఎమ్మెల్సీ బీవీ సూర్య నారాయణరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీనాయుడు, మండల టిడిపి అధ్యక్షులు లింగన్న నాయుడు పాల్గొన్నారు.

రావికమతం: మండలంలో రావికమతం, కొత్తకోట జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ సమావేశాల్లో శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు హాజరయ్యారు. ఎంపిపి పైలరాజు, రావికమతం సర్పంచ్ గెంజి మోదినాయుడు, ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, తహసిల్దార్ అంబేద్కర్, ఎంపిడిఓ వెంకన్న బాబు పాల్గొన్నారు.

రోలుగుంట:రోలుగుంట జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశానికి చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు హాజరై మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి మనోహర్, తహసీల్దార్ నాగమ్మ, ఎంపిడిఒ నాగేశ్వరరావు, ఎస్సై రామకృష్ణారావు, ఎంపిటిసి సుర్ల రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు పంచాడ చంద్ర పాల్గొన్నారు.

మాడుగుల :ప్రైవేటు పాఠశాల ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దితుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశంకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎం ఈవో దేముడమ్మ, ఎంపిపి రాజారాం, సర్పంచి భవాని, ఎంటీసీ సభ్యుడు సన్యాసిరావు, తేదేపా కార్యదర్శి ఉందూరు దేముడు, పాఠశాల కమిటీ చైర్మన్ పుప్పాల రమేష్, రాజు కుమార్ పాల్గొన్నారు.

గొలుగొండ:విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు అన్నారు. ఏ.ఎల్.పురం హైస్కూల్, జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ కార్యక్రమంలో మత్తు పదార్థాల జరిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోడవరం:మండలంలోని 61 ప్రభుత్వ, 20 ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాలల్లో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జరిగాయి. శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్.రాజు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించిన 11మంది విద్యార్థులను, నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఐదుగురు విద్యార్థులను సత్కరించారు. గ్రీన్ పాస్ పోర్ట్‌లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.కాసు, చోడవరం సర్పంచ్ బి.నూకాలమ్మ, నియోజకవర్గ స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది కేజీబీవీ, హైస్కూల్, జూనియర్ కాలేజీ, మెయిన్ యుపి స్కూల్, హైస్కూళ్లలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సమావేశాలలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు పాల్గొని మాట్లాడారు. జిసిఓ స్వరాజ్, ఎఫ్ఎసి జోగినాయుడు, జెడ్పిటిసి దొండా రాంబాబు అధికారులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట:మండలంలోని గున్నెంపూడి జెడ్పి హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు హాజరై మాట్లాడారు. దిబ్బిడి హైస్కూల్‌లో సర్పంచ్ పి.మాణిక్యం, ఎంపిటీసీ జి.చినబాబు, మాజీ ఎంపిటీసీ జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు:మండలంలోని పిండ్రంగి ఆదర్శ పాఠశాలలో జరిగిన సమావేశంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివరావు, తహశీల్దారు భజంగరావు, ఎంఈఓలు సత్యనారాయణ, డివిడి ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దేవరాపల్లి:మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ జరిగాయి. కార్యక్రమాల్లో నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు, తహశీల్దార్ పి.లక్ష్మీదేవి, ఎంపిపి చింతల బుల్లిలక్ష్మి, ఎస్సై టి. మల్లేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని మామిడిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందా సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒ కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్, డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ, డిఎస్పీ శ్రావణి పాల్గొన్నారు. తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెషల్ జాయింట్ కలెక్టర్ ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి హాజరై ప్రసంగించారు. ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన పి.కావ్య, యూస్లీలను అభినందించారు.

అనకాపల్లి రూరల్ : డివివి స్కూల్లో ప్రిన్సిపల్ మహదేవ్ శాస్త్రి ఆధ్వర్యాన పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం మొక్కలను పంపిణీ చేశారు.

కశింకోట:కశింకోట బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలు, బయ్యవరం, గొబ్బూరు, అచ్చర్ల పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలు జరిగాయి. కూటమి నేతలు దాడి రత్నకర్, వేగి గోపికృష్ణ, కాంగ్రెసులు సతీష్, షేక్ బాబర్, హెచ్ఎంలు, అధికారులు పాల్గొన్నారు.

పరవాడ:పరవాడ ఎంపిపి, జెడ్పి బాలుర, బాలికల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ డేలోఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు పాల్గొన్నారు. లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్‌డి అనిత, మండల ప్రత్యేకాధికారి కె. రమామణి, మండల అధికారులు పాల్గొన్నారు. మల్లు నాయుడుపాలెం జెడ్పీ హైస్కూలో టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జి, గురుకులం పాఠశాలలో తహశీల్దారు చిన్నకృష్ణ మాట్లాడారు.

మునగపాక:మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జరిగాయి. పాటిపల్లి ఎ.పి.మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

మ్యాపును పరిశీలిస్తున్న జడ్జి

బ్రిటీష్ సమాధులను పరిశీలించిన జడ్జి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం మెయిన్ రోడ్‌లో బ్రిటిష్ సైనిక అధికారుల సమాధుల ప్రాంతాన్ని గురువారం సాయంత్రం నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జ్ పఠాన్ షియాజ్ ఖాన్ పరిశీలించారు. ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మండల న్యాయ సేవాధికార సంస్థకు అందిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నుండి సమాచారం సేకరించడం జరిగింది. తాజాగా పురావస్తు శాఖ నుండి సమాచారం కోసం ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావుకు జారీ చేసిన నోటీసు మేరకు ఆయన గురువారం నర్సీపట్నం విచ్చేశారు. సీనియర్ సివిల్ జడ్జి, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర ,పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావు, మండల సర్వేయర్ తదితరులు గురువారం సమాధుల ప్రాంతాన్ని పరిశీలించారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు సమాధుల ప్రాంతం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సురేంద్ర తెలిపారు. ఈ ప్రాంతాన్ని తమ శాఖ స్వాధీనం చేసుకున్నట్టుగా ఇప్పటికే ఒక నోటీసు జారీ చేసినందున ఆ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని, నిధులు లభ్యతను బట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావు తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

దోమల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ మండలం గింజర్తి గ్రామంలో గొలుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సూపర్‌వైజర్ సిహెచ్‌వివిఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో మలేరియా నివారణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమల నివారణతోనే మలేరియా నిర్మూలన సాధ్యమన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాజీ సర్పంచ్ గెడ్డం సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

న్యాయవాదుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: న్యాయ వాదుల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా అయ్యింది. గురువారం స్థానిక కోర్టు సముదాయంలో ఎన్నికల అధికారి పొక్కునూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశంలో మెజార్టీ సభ్యులు గత పాలక వర్గాన్నే కొనసాగించుటకు ఆమోదం తెలపటంతో ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. అధ్యక్షులుగా మెట్టా ప్రభాకర్, కార్యదర్శి గా అనిమిరెడ్డి శివకృష్ణ, ఉపాధ్యకులుగా కోసూరి అప్పలనాయుడు, సంయుక్త కార్యదర్శిగా వాసవి దత్తా, కోశాధికారిగా కె.వి రమణ, లైబ్రేరియన్‌గా యం.గోవర్ధన గిరి ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పొక్కునూరి నరసింహం, గొలుసు శంకర్, రావాడ సత్యనారాయణ, సత్యనారాయణ. బుల్లి దొర, నాయుడు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు శక్తి టీములు బలోపేతం

-హోం మంత్రి అనిత

సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్న అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి : నేరాలు నివారణ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళల భద్రతకు శక్తి టీం బలోపేతం చేయడం జరిగిందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్ రాయవరం మండలం, అడ్డ రోడ్డులో నక్కపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సీసీటీవీ కంట్రోల్ రూమ్ ను ఆమె ప్రారంభించారు. హోం మంత్రి సొంత నిధులతో పాయకరావుపేట తాండవ జంక్షన్ నుండి ఎస్.రాయవరం మండలం ధర్మవరం వరకు 100 సీసీ కెమెరాలతో ఏర్పాటైన సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. వీటిని హోంమంత్రి అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా లిమిటెడ్ వారు మహిళల భద్రత కోసం అందజేసిన 10 ఈ-వీ ద్విచక్ర వాహనాలను మంత్రి అనిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 32 కిలోమీటర్ల పొడవైన పాయకరావుపేట జాతీయ రహదారిలో సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటు చేయడం పోలీసులు సాంకేతికతను వినియోగిస్తున్నది అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, నేరాలు గుర్తింపునకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గిందని, పోలీసులు సమర్థంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్రబాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, సిఐలు రామకృష్ణ, కుమార్ స్వామి, అప్పన్న, ధనుంజయ రావు, గోవిందరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు, ఎస్సైలు విభీషణరావు, రమేష్, రాజారావు పాల్గొన్నారు.

డి పట్టా భూములను ఆన్‌లైన్ చేయాలి

హోం మంత్రికి ఏపి వ్యవసాయ కార్మిక సంఘం వినతి

వినతిపత్రాన్ని ఇస్తున్న నేతలు

ప్రజాశక్తి- నక్కపల్లి: ఎస్.రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు రెవిన్యూ పరిధిలో దళితులకు ఇచ్చిన డి ఫారం భూములను ఆన్లైన్లో నమోదు చేయాలని హోం మంత్రి వంగలపూడి అనితకు గురువారం నక్కపల్లి లో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. పెద్దగుమ్ములూరు రెవెన్యూలో 513, 515, 521 లలో 20 ఎకరాలు 23 మంది నిరుపేద దళితులకు 2005 సంవత్సరంలో ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో డిఫారం పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ డి ఫారం పట్టాలి ఇచ్చిన దళితులలో కొంతమందికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని, మరి కొంత మందికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. నేటి వరకు రెవెన్యూ అధికారులు ఆ భూములను ఆన్లైన్లో వన్ బి, అడంగల్ లో నమోదు చేయలేదని, దీని కారణంగా గత ప్రభుత్వం లో రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి పథకాలు పొందలేకపోయారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ యోజన పథకం కూడా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ భూములను ఆన్లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరారు.

షాపు అనుమతిపత్రం అందజేస్తున్న పీడీ

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని డిఆర్డిఏ పిడి శచీదేవి అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ కు సంబంధించి ఉపాధి పొందిన గొర్ల రమణి 2 లక్షల 50 వేల రూపాయి రుణం తీసుకుని నక్కపల్లి లో షాప్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం షాపును శచీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్ మహిళలు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు ఉపయోగించుకొని వ్యాపారాలు సాగిస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాస్, సీసీలు ప్రసాద్, అప్పారావు పాల్గొన్నారు.

నక్కపల్లి : డ్వాక్రా మహిళా సంఘాలకు సంబంధించి పుస్తకాలు నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా వెలుగు సిబ్బంది ఎప్పటికప్పుడు పరిరక్షించాలని డిఆర్డిఏ పిడి శచీదేవి అన్నారు. నక్కపల్లిలో గురువారం వెలుగు కార్యాలయంలో నక్కపల్లి గ్రామానికి చెందిన వినాయక గ్రూప్ సభ్యులు,చిన్న తీనార్ల కి చెందిన ధనలక్ష్మి గ్రూప్ సభ్యులు తో సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజి, వార్షిక క్రెడిట్ ప్లాన్ ద్వారా సభ్యురాలు అవసరాలకు అనుకూలంగా ఏ విధంగా ఉపయోగించుకుం టున్నారో సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రుణ సదుపాయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏపీఎం శ్రీనివాస్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాన్ని ఇస్తున్న ఛైర్మన్

టెన్త్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం ప్రదానం

ప్రజాశక్తి- పాయకరావుపేట: మండలంలోని పాల్తేరు జెడ్పీ హై స్కూల్లో ఈ ఏడాది పదవ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాయకరావుపేట పిఎసిఎస్ ఛైర్మన్ దేవవరపు రాజుబాబు నగదు బహుమతులు అందజేశారు. ఫస్ట్ క్లాసులో పాసైన విద్యార్థులకు రూ.7000, సెకండ్ క్లాసులో పాసైన వారికి 5000, థర్డ్ క్లాసులో పాసైన వారికి 3000 గురువారం పేరంట్స్ డే సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గోసలకృష్ణ , ఎంపిటిసి సభ్యులు మాకినీడి చిట్టిబాబు, మండల మాజీ ఉపాధ్యక్షులు దేవవరపు వెంకటరమణ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కొంకిపూడి రమేష్, మాజీ ఎంపిటిసి కొమ్మిరెడ్డి సత్తిబాబు, ఇసరపు అప్పలరాజు, మాకినీడి సత్తిబాబు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

వైసిపి నేతలకు కంబాల పరామర్శ

ప్రజాశక్తి -పాయకరావుపేట: అనారోగ్యానికి గురై ఇటీవల సర్జరీ చేయించుకున్న పాయకరావుపేట మండలం అరట్లకోట గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ తూము శ్రీను, తిపరాల పాపయ్యలను మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు గురువారం పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబూరావు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట పంచాయతీ ఉప సర్పంచ్ జగతా శ్రీను, మాసాహేబుపేట సర్పంచ్ గెడ్డమూరి శ్రీనివాసరావు (దొంగబాబు), సర్పంచ్ పన్నీరు పాపారావు (బాబ్జీ) పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజలపక్షం
కావలెను
ప్రతిష్ఠాత్మక దినపత్రిక ప్రజాశక్తికి ఈ కింది కేంద్రాల్లో విలేకర్లు కావాలి.
అభ్యర్థులకు తెలుగులో రాయగల రచనా సామర్థ్యం, రాయాలనే ఆసక్తి, సామాజిక స్పృహ ఉండాలి

విశాఖపట్నం జిల్లా		అనకాపల్లి జిల్లా
సింహాచలం	కూర్మన్నపాలెం	మాకవరపాలెం
సింధియా	సిరిపురం	యలమంచిలి రూరల్
మద్దిలపాలెం	కంచరపాలెం	ఎస్.రాయవరం

ఉద్యోగ అవకాశాలు
అనకాపల్లి జిల్లా కేంద్రం విలేకరి
ఎడివిటి గాజువాక జోన్ ఇన్‌ఛార్జి
జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్
అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
ఇంటర్వ్యూ : తేది : 18-07-2025 శుక్రవారం ఉదయం 10 గం॥ల నుండి
అడ్రస్ : ప్రజాశక్తి కార్యాలయం,
ప్లాట్ నెం.3 'జి' బ్లాక్, ఇండస్ట్రీయల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46
సెల్ : 9491570765, 9490099125